ఎమ్మెల్సీగా డాక్టర్ కోరెడ్ల రమాప్రభని గెలిపించండి

ప్రజా సంఘాల నేతలు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా డాక్టర్ కోరెడ్ల రమాప్రభ ని గెలించాలని కోరుతూ ఈ రోజు ఉదయం ఎయు ఇంజనీరింగ్ కాలేజ్ మద్దిల పాలెం ఆర్టీసి బస్‌స్టాండ్ వద్ద ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ అభ్యర్ధి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ మాట్లాడుతూ 250 ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు ప్రతినిధిగా పిడిఎఫ్ తను పోటీచేస్తున్నానన్నారు. పిడిఎఫ్ విలువలకు, నీతి, నిజాయితీకి కట్టుబడి ఉద్యోగ, కార్మిక, ప్రజా సమస్యలపై కౌన్సిల్‌లో పోరాడుతోందన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వం ఇచ్చిన 500గజాల ఇళ్ళ స్థలాలను బంజార హిల్స్‌లో ఇచ్చిన తమకు వద్దునని తిరస్కరించారన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు వస్తున్న వేతనాలను కూడ ప్రజా సంఘాల ఉద్యమాలకు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. రాజకీయ పార్టీలకు సర్పంచ్ దగ్గర నుండి ఎం.పి వరకు అనేక అవకాశాలున్నాయన్నారు. ఎమ్మెల్సీలలో 58గానూ, 48 రాజకీయ పార్టీల ప్రతినిధులే ఉంటారని కేవలం 10 సీట్లు మాత్రమే పట్టభద్రులకు ఉపాధ్యాయులకు కేటాయించారన్నారు. ఈ పట్టభద్రుల స్థానాల్లో కూడా రాజకీయ పార్టీలు పోటీ చేస్తే పట్టభద్రుల, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వారు ప్రశ్నించలేదన్నారు. వారు పార్టీ రాజకీయ విధానానికే కట్టుబడివుంటారన్నారు. అధికార పార్టీ అభ్యర్థి విచ్చవిచ్చల విడిగా ఎన్నిక నియమ నిబంధలను ఉల్లంఘించి ఓటర్లలను ప్రలోభ పెట్టే విధంగా డబ్బులు, గిఫ్టులు పంపిణీ చేస్తున్నారని విజ్ఞుల్కైన పట్టభద్రులు ప్రలోభాలకు గురికాకుండా ఆలోచించి ప్రజా సంఘాల ఉమ్మడి అభ్యర్థి అయిన డాక్టర్ కోరెడ్ల రమాప్రభ అయిన తనను బ్యాలెట్ పేపరు నందు 11వ నెంబరు ఎదురుగా 1 (అంకె) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎయు మాజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.ఎస్.కోటేశ్వరరావు, పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్, బి.జగన్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ, వామన మూర్తి, గోవింద్, మోటార్ ట్రాన్స్‌పోర్టు యూనియన్ నాయకులు శ్రీరాములు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు జి.ఎస్.రాజేశ్వరరావు, చలపతి, పి.అప్పారావు, కుమారి, ఎల్.జె.నాయుడు, తులసీ, వెంకటరావు, బొడ్డు దేముడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి ఐటీడీఏ పీవో బాధ్యత వహించాలి

సీపీఐ, సీపీఎం నేతల డిమాండ్

విశాలాంధ్ర - కొయ్యూరు : కొమ్మిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థిని మాతే సువర్ణ మృతికి ప్రభుత్వం ఐటీడిఏ పీఓ బాధ్యత వహించాలని సిపిఐ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఇప్పటికి గిరిజన ఆశ్రమాలలో సుమారు పదిమంది విద్యార్థినీ విద్యార్థులు చనిపోయారని దీనికి ఐటీడీఏ పీవో నిర్లక్ష్య వైఖరే కారణమన్నారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని పలుమార్లు విన్నవించినప్పటికీ పిఓ పట్టించుకోకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ గిరిజన వ్యతిరేకి అని గిరిజనులన్నా గిరిజన పిల్లలన్న లెక్కలేనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలలో చనిపోయిన పిల్లల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని మెరుగైన వైద్యం అందించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. నాడు నేడు పాఠశాల భవనాల నిర్మాణం హర్షించదగ్గ విషయమే అయినా ఆశ్రమ పాఠశాలల్లో నాడు మరణాలు శాతం తక్కువని నేడు ఆ మరణాల రేటు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆశ్రమ పాఠశాలలో తాత్కాలిక హెల్త్ అసిస్టెంట్లను కాకుండా పర్మినెంట్ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడ దేముదు రావణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవేణి సిపిఐ జిల్లా నాయకుడు దర్శి సతీష్ సిపిఎం కార్యవర్గ సభ్యులు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగానికి గుర్తింపు కార్డులు తప్పనిసరి

విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్ఆర్ జిల్లా : ఈ నెల 13న జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవటానికి వెళ్ళే ఓటరు తప్పనిసరిగా తమ తమ ఎపిక్ కార్డును తీసుకు వెళ్లాలని సూచించారు. ఎపిక్ కార్డు లేని ఓటరు ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకు వెళ్లి ఎన్నికల సిబ్బందికి చూపించి తమ ఓటును పొందవచ్చున్నారు. ఆధార కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, . పాన్ కార్డ్ ,. ఇండియన్ పాస్ పోర్ట్, 5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ అండర్ టేకింగ్ కంపెనీలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రవేట్ పారిశ్రామిక సంస్థలు వారి వారి సిబ్బందికి జారీ చేసిన సర్వీస్ గుర్తింపు కార్డు, ఎంపి, ఎంఎల్ఎ, ఎంఎల్ సి లకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డ్, సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన ఓటర్లను నియమించే విద్యా సంస్థల ద్వారా జారీ చేయబడ్డ సర్వీస్ ఐడెంటిటీ కార్డు, విశ్వవిద్యాలయం జారీ చేసిన డిగ్రీ లేదా డిప్లొమా ఒరిజినల్ సర్టిఫికేట్, సంబంధిత అధికారి జారీ చేసిన ఒరిజినల్ శారీరక వైకల్యం సర్టిఫికేట్, భారత ప్రభుత్వ సామాజిక సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రత్యేక వైకల్యం ఐడి (యుడిఐడి). ఓటరు ఎపిక్ కార్డు లేని వారు పై తెలిపిన 10 రకాల కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డును చూపించాలని కలక్టర్ కోరారు.

బడ్జెట్ స్కూళ్ళ రక్షణకు పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ గెలుపు అవసరం

విశాలాంధ్ర - గాజువాక సిటీ : ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాజువాక జోన్ ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కుంటున్న సమస్యల నివారణ కొరకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభకు మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని జిప్సా మాజీ అధ్యక్షుడు, జన విజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వి.కే.పరశురాం కోరారు, గాజువాక నియోజకవర్గంలో ఉన్న అన్ని బడ్జెట్ ప్రవేట్ స్కూల్స్ లో ఆయన విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. జన విజ్ఞానవేధిక జోన్ కార్యదర్శి యం.సింహాచలం మాట్లాడుతూ బడ్జెట్ స్కూళ్ళకు విద్యుత్ కేటగిరి,స్కూల్ భవనాలకు ఆస్తి పన్ను, యూజర్ చార్జీల మినహాయింపు ల కోసం రమాప్రభ గెలుపు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.లక్ష్మణరావు, రమణ,స్కూల్స్ కరెస్పాండంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 58 వార్డ్ రాంనగర్, గుల్లలపాలెం, కుంచమ్మ కాలనీ, బాలాజీనర్ ప్రాంతాలలో అవార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందల లావణ్య, అధ్యక్షులు గులిగిందల కృష్ణ శనివారం పర్యటించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యతిక మెజారిటీ తో గ్లేపెంఛవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్నబాబు, చిప్పలా సంతోష్, రామారావు, కోట కృష్ణ సత్యనారాయణ, సత్యవతి, కనకమహాలక్ష్మి, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు తమ కుటుంబ సభ్యులు తోను తదితరులు దర్శించుకున్నారు. ఆలయ ఏ.ఈ.ఓ ఆనంద్ కుమార్, పర్యవేక్షకులు జి.అప్పలనాయుడు పూలమాలలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, బేడా ప్రదక్షణ చేశారు. పిదప తమ తమ గోత్ర నామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం పలికారు. ఏ.ఈ.ఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

క్రిష్టియన్ ఫెయిత్ మినిస్టర్స్ అసోసియేషన్ ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 96 వ వార్డులో గల పెందుర్తి విక్టరీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో క్రిస్టియన్ ఫెయిత్ మినిస్టర్స్ అసోసియేషన్ శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించింది. ఆ సంస్థ అధినేత సిహెచ్ డానియల్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో నగరానికి చెందిన స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య నిపుణులు డాక్టర్. సి.హెచ్.ఇందిర ఎవల్ జెలీనా, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నారాయణ, డాక్టర్ అక్కయ్యలు పాల్గొని అక్కడి ప్రజలకు వైద్య సేవలందించారు. ఈ క్యాంపులో పేద ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించి మందులు పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్స్ సిహెచ్ మేరి రత్నం, సిహెచ్ విక్టరీ బాబు ,ఎం, ఆనంద్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు : ఆర్డీవో చిన్నికృష్ణ



విశాలాంధ్ర - కేకోటపాడు : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామని ఒక్కో పోలింగ్ కేంద్రంలో 800 వరకు ఓట్లు ఉన్నాయని అన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల రోజు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసినందున పట్టభద్రులకు ఎటువంటి మెసేజ్లు పంపినా ఆయా అభ్యర్థులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంటతాసిల్దార్ రమేష్ బాబు , ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతి రాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ వెంకటపూర్ణిమ



విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రము స్థానిక గ్రామ పంచాయతీ గ్రామానికి చెందిన గోల్లోరి బాబురావు గత రెండు రోజులు క్రితం ఆనారోగ్యం తో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సమ్మిడి వెంకటాపూ ర్ణిమ మృతురాలు కుటుంబన్ని పరామర్శించి ప్రభుత్వ వైస్సార్ భీమా పథకానికి అర్హుడైన వ్యక్తి కావున ఈ పథకం ద్వారా మంజూరయ్యే 1 లక్ష రూపాయలు గాను తక్షణమే మృతుడు కుటుంబా నికి 10 వేలరూపాయలు సర్పంచ్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. మిగత 90 వేల రూపాయలు మృతుడు భార్య గొల్లోరి కమల అకౌంట్లో జమ చేస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి ప్రదీప్, వెల్ఫేర్ అసిస్టెంట్ శిరోమణి, వాలంటీర్స్ రవితేజ, హరి, వెంకట్, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలు బహిరంగ వేలం



విశాలాంధ్ర - చోడవరం : చోడవరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయ పరిధిలోని వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన, జప్తు చేయబడిన అన్ని వాహనాలను ఈ నెల 15 న వేలం వేయనున్నట్లు స్పెషల్ ఎన్ ఫోర్స్మెంట్ బ్యూరో, అనకాపల్లి అసిస్టెంట్ ఎన్ ఫోర్స్మెంట్ సూపర్నెంట్ రవి కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. చోడవరం ఎక్సైజ్ కార్యాలయంలో 15 వ తేదీ ఉదయం 10 గంటలు నుండి నిర్వహించు వేలం పాటలో పాల్గొనదలచిన వారు 14 లోగా తమ గుర్తింపు కార్డు తో సహా ఐదు వేల రూపాయలు నగదు అడ్వాన్స్ చెల్లించి టోకెన్లు పొందాలన్నారు. వేలం పాడిన వాహనాల ధరతో బాటు అదనంగా 18 శాతం జీఎస్టీ చెల్లించాలని తెలియజేశారు. వేలం పాట లో వాహనాలు పొందలేని వారికి అడ్వాన్స్ నగదు తిరిగి చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాలకు చోడవరం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.చంద్రశేఖర్ ను ఫోన్ నంబర్ 93467 55223, 94409 02385 లో సంప్రదించ వచ్చునని తెలిపారు.

నకిలీ ఓట్లపై విచారణ చేయాలి



విశాలాంధ్ర - పాయకరావుపేట : ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికలకు సంబందించి ఓటర్ల జాబితాలో ఉన్న నకిలీ ఓట్లను విచారణ నిర్వహించి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. ఈమేరకు తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని డక్కన్ ఫైన్ కెమికల్స్‌లో పరిసర గ్రామాల్లో ఓట్లు ఉన్నట్లుగా జాబితాలో ఉన్నట్లు తెలిపారు. ఒక్క కేశవరంలో 145, రాజానగరంలో 13 ఓట్లు జాబితాలో ఉన్నట్లుగా తెలిపారు. వీరంతా పరిశ్రమకుగాని, నియోజకవర్గానికి గాని చెందిన వారు కాదన్నారు. విచారణ నిర్వహించి నకిలీ ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు బొంది కాశీ విశ్వనాద్, జూరెడ్డి ప్రసాద్, రోకళ్ల తాతారావు, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నెల వారి సమీక్ష నిర్వహించిన ఎస్పీ సతీష్ కుమార్



విశాలాంధ్ర - పాడేరు : నెల వారి సమీక్షలో భాగంగా ఫిబ్రవరి కి సంభదించిన సమీక్షా శనివారం నిర్వహించారు. ఎస్పీ సతీష్ కుమార్ కేసుల పురోగతిని తెలుసు కున్నారు. ముఖ్యంగా గంజాయి కట్టిడికి సంబంధించి తగు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ పలువురని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్‌పి, ఏఎస్‌పిలు, డిఎస్‌పిలు సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర - నాతవరం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని మండల ంలో గన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆదే శాలతో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇటంశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుర్ల యోగీశ్వరుడు, వైసిపి నాయకులు మిడతాన సుధీర్, మిడతాన రాంప్రసాద్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



విశాలాంధ్ర - ముంచింగి పుట్టు : మండల పరిధిలో గల సుజన కోట పంచాయితీ సుజన కోట గ్రామ సచివాలయ పరిధిలోగల కుమ్మరి పుట్టు గ్రామంలో కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని పి,శిరీష ఆధ్వర్యంలో ఇంటింటికి వైద్య సేవలు అందించినట్లు వైద్య అధికారిని తెలిపారు, శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుమ్మరిపుట్టు గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించమనిఆమె తెలిపారు, డయేరియా, టీబి,మలేరియా వంటి తదితర వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగునీరుగా వినియోగించాలని,మద్యపానానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని మద్యపానం సేవించడం వల్ల అనారోగ్యాలను బారిన పడుతున్నారని సూచనలు సలహాలు అందించారు. ఎన్‌పి హెచ్ఈఓ కే సుబ్రహ్మణ్యం, ఏంఎల్‌హెచ్ ఎం.లలిత, ఎంపిహెచ్ ఎజె అశోక్ కుమార్, వైద్య సిబ్బంది సుశీల, మల్లేశ్వరి పుణ్యవతి, వేణిలతో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

ల్యాండ్ ఫూలింగ్ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని తునివలస పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన రైతులు ల్యాండ్ ఫులింగ్‌లో తీసుకున్న భూములకు నష్టపరిహారం ఇప్పించాలని ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు వివరాలు ఈలా ఉన్నాయి .జగనన్న కాలనీలకు ఇళ్ల స్థలాలు కేటాయించే నిమిత్తం నరసాపురం గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 76 74 91 లలో సుమారు 200 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ చేసి ప్రతి ఎకరానికి 450 గజాల చొప్పున ఇస్తామని అన్నారని ఇప్పటికి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క రైతుకి కూడా ఎక్కడ కనీసం ఎల్పిసి గాని, స్థలం గాని ఇవ్వలేదని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు తునవలస గ్రామంలోని భూమి ఇస్తామన్నారని కానీ ఇప్పటివరకు ఎవరికీ ఇచ్చింది లేదని కనీసం ఎప్పుడు ఇస్తారో కూడా సమాచారం మాకు ఇవ్వడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సత్వరమే మాకు న్యాయం చేయాలని ఎమ్మార్వో ను వేడుకున్నారు.

సీపీఐకి రూ.10 వేల విరాళం

విశాలాంధ్ర - విశాఖ : సీపీఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ పాత్రపల్లి చంద్రశేఖర్ సోదరుడు రామకృష్ణ (బాలు) లోహిత ప్రియల వివాహం శుక్రవారం రాత్రి విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయం అసెంబ్లీ హాలులో జరిగింది. సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు మానం ఆంజనేయులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సీహెచ్ రాఘవేంద్రరావు, జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొని, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు సీపీఐ విశాఖ జిల్లా సమితికి 10 వేల రూపాయలు విరాళం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణమూర్తి గారి ద్వారా అందజేశారు.

ఎమ్మెల్సీగా రమాప్రభనే ఎన్నుకోండి



విశాలాంధ్ర - రావికమతం : దొండపూడి., కొమరి, కవగుంట , గ్రామాల్లో వామ పక్షాల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.వివిధ సమస్యల పరిష్కారానికి కోరెడ్ల రమాప్రభనే ఎన్నుకోవాలని ఉత్తరాంధ్రా పట్టభద్రుల్ని కోరుతూ దొండపూడి. కొమ్మిరి కవుగుంట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇప్పటికీ ఉత్తరాంధ్రా జిల్లాల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపిస్తే అవన్నీ పరిష్కారమవుతాయనే నమ్మకం ఉందని సీపీఐ మండల కార్యదర్శి జోగు రాజు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.గోవిందరావులు వాటర్లను అభ్యర్థించారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జివిఎంసి 87వ వార్డు వడ్లపూడి కణితి గాంధీ బొమ్మ మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పట్టబద్రుల కు ఉన్న ఇంటింటికి తిరిగి వైయస్సార్ సిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారన్ని శనివారం నిర్వహించారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి నియమించినటువంటి ఉత్తరాంధ్ర పట్ట భద్రుల వైయస్సార్ సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని , వార్డు లో ఉన్న పట్టభద్రుల కలిసి మొదటి 1 ప్రాధాన్యత ఓటు ను వైస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతమ్మరాజు సుధాకర్ వేసి గెలిపించినలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్,ప్రగడ శ్రీనివాస్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ప్రగడ శంకర్రావు,కె.వి నారాయణ, బుల్లెట్ రమణ, దాకా సత్తిబాబు, బద్ద తాత, ప్రగడ నారాయణరావు, ఎస్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ఐ ఆధ్వర్యంలో గీతంలో "హ్యాక్ థాన్"



విశాలాంధ్ర - మధురవాడ : కంప్యూటర్ సైన్స్ కోర్స్ అభ్యసించే విద్యార్థులలో కోడింగ్ పై గల నైపుణ్యాలను ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా శినివారం తేది.11.03.2023న కోడ్ పర్స్యూట్ పేరిట హ్యాక థాన్ పోటీలను నిర్వహించాన్నా. పోటీలను ప్రారంభించిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఆర్.శిరీష మాట్లాడుతూ ఐటి రంగంలో కోడింగ్ కు గల ప్రాధాన్యత దృష్ట్యా విద్యార్థులు సంబంధిత అంశాలపై లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాంగణ నియామకాలలో గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున ఎంపిక కావడానికి కోడింగ్ సామర్థ్యం కారణమన్నారు. పోటీలలో భాగంగా విద్యార్థులకు కోడింగ్ పై క్విజ్ పోటీని, హ్యాకర్ ర్యాంక్ పోటీని, ర్యాపిడ్ ఫైర్ పోటీని నిర్వహించారు. కోడింగ్ సమయంలో సమయానికి ఉన్న ప్రాధాన్యత కారణంగా టైమ్ మేనేజ్ మెంట్ పై విద్యార్థులకు పోటీలు ఉపయ్యోగపడ్డాయని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా గీతం విద్యార్థి విభాగం కార్యదర్శి డాక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. కాగా కార్యక్రమంలో సి.ఎస్.ఐ. అధ్యక్షుడు అభిజీత్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు జోగేశ్వర్, మురలీకృష్ణ, ఉదయ ధనుష్ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఆర్ఐటి వార్షిక ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో శోంత్యము నందు ఎన్ ఎస్ ఆర్ ఐటీ కళాశాలలో వార్షిక ఉత్సవాలు సందర్భంగా జేఎన్టీయూ జీవో ఉపకుల వెంకటసుబ్బయ్య ముఖ్య అతి థిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఇంజనీరింగ్ విద్యార్థి కలలు కనాలి, ఆ కలలు సంకల్పం కావాలి, ఆ సంకల్పం రూపకల్పన జరగాలని అని పిలుపునిచ్చారు. నైతిక మరియు విలువ కలిగిన విద్యా విధానం, ఇవి ఇంజనీరింగ్ వృత్తిలో కూడ ఆచరణలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్య నారాయణ రాజు, సెక్రటరీ ప్రసాద్ రాజు, ట్రెజరర్ కనక రాజు, విభాగ ఆధిపతులు, పాల్గొన్నారు.

స్థంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మండలంలో పురుషోత్తపురం కూడలి వద్ద జరిగిన ప్రమాదంలో రాజమండ్రికి చెందిన మున్నా కుమార్ (21) మృతి చెందినట్లు రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున పురుషోత్తపురం జంక్షన్ వద్ద ఒక స్కూటీ డివైడర్ మధ్యలో గల స్థంభాన్ని ఢీకొట్టి పక్కనే పడి ఉన్న వ్యక్తిని గుర్తించామని,అప్పటికే అవ్యక్తి చనిపోయి ఉన్నాడని, స్కూటీ ఎవరిది అనే విషయంపై దర్యాప్తు చేయగా శుక్రవారం రాత్రి ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ధర్మవరం గ్రామానికి చెందిన వ్యక్తి యొక్క స్కూటీగా గుర్తించామని,ఆ యజమాని స్కూటీ రాత్రి నుంచి కనిపించడం లేదని తెలిపారన్నారు.మృతి చెందిన వ్యక్తి రాజమండ్రి లాలాచెరువుకు చెందిన మున్నా కుమార్ గా గుర్తించామన్నారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని బంధువులకు అప్పగించామన్నారు. ఈ ఘటనపై మృతుని తండ్రి మనోజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

పశువులకు ముందస్తు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలంలో గల మారుమూల జీనబాడు, పినకోట పంచాయతీలలో పలు గ్రామాల్లో పశువులలో డెక్క జడుపులు రాకుండా వ్యాధి నివారణ చర్యలకై టీకా కార్యక్రమాన్ని గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని పినకోట పశు గణన కేంద్రం జూనియర్ వెట్నారి ఆఫీసర్ జి.వి సుధవాణి అన్నారు. ఈ రోజు పినకోట సర్పంచ్ శిరగం గణేష్ ఆధ్వర్యంలో పినకోట పంచాయతీ కేంద్రంలో అందుబాటులో వున్న పశువులకు వ్యాక్సిన్ వేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులందరూ పశువులలో డెక్క జడుపులు రాకుండా ముందస్తు నివారణ చర్యలకై ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు, అలాగే పాడి పశువులకు ఈ వ్యాధి రావడం వల్ల పాల దిగుబడి తగ్గిపోవడం,చూలి పశువులు ఈనాక పోవడం, నిరాశించి పోవడం జరుగు తుందన్నారు, అలాగే దుక్కి పశువులు ఈ వ్యాధి బారిన పడినట్లయితే జ్వరం, నీరసం వచ్చి అవి కోలుకో వాడని చాలా సమయం పడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. గణేష్,పినకోట జూనియర్ వెట్నారి ఆఫీసర్ జి.వి సుధవాణితో పాటు పినకోట గ్రామ పశుసంవర్ధక ఇంచార్జి సహాయకులు టీ.దిలీప్ కుమార్,జెకె ట్రస్ట్ జీనబాడు, పినకోట సహాయకులు శిరగం చిన్న,తేడా సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ శిరగం అప్పల రాజు,పినకోట సచివాలయం కన్వీనర్లు పాంగి కోటేశ్వరరావు, సలుగు కొండబాబు,సంపంగి శ్రీనివాసరావు,రైతులు,తదిత రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందస్తు ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర - పెదబయలు : మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయినట్టు వంటి పెదబయలు లో మావోయిస్టుల ద్వారా ఎలక్షన్ బాక్సులు ఎలక్షన్ సిబ్బందిపై దాడి చేసే అవకాశం ఉందని భావిస్తూ అల్లూరి జిల్లా పెదబయలు మండల ఎస్ఐ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పెదబయలు మండల పరిధిలో ఉన్న కల్వర్టులు, రోడ్లకు ఇరువైపులా అలాగే పోలింగ్ జరిగే పాఠశాలలకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు అదే కాకుండా జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి ప్రత్యేక బృందం బాంబు స్క్వాడ్ టీం ద్వారా ఏపీ ఎస్ పి సిఆర్పిఎఫ్ పోలీసుల బలగాలతో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎటువంటి అవంచనియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ సిఆర్పిఎఫ్ ఏపీఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నాయుడు బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది)
రిజిష్టర్డ్ ఆఫీస్: డోర్ నెం. 6-61-19/17, ప్లాట్ నెం. 104, భావన హైట్స్, విశాఖపట్నం -530003, ఆంధ్రప్రదేశ్

ఇ-వేలం
(2016 ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రక్రియ) నిబంధనల యొక్క 32 మరియు 33 నిబంధన క్రింద)

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ వారి CP (IB) No.44/7/AMR/2020 13-04-2022 తేది నాటి ఉత్తర్వు ద్వారా నియమించబడిన లిక్విడేటర్ శ్రీ కృష్ణమోహన్ గోళ్ళమూడి ద్వారా మెసర్స్ శ్రీ నాయుడు బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది) అమ్మకం. ఆసక్తి గల బిడ్డర్లు వేలం వివరాలను ఇ-వేలం వెబ్ సైట్ : www.foreclosureindia.com (లేదా) www.bankauctions.in లో అప్‌లోడ్ చేసిన పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రంలో చూడవచ్చును. ఇ-వేలం 29.03.2023న (ప్రతి 5 ని॥ల కాలం పరిమిత పొడిగింపుతో) ఉదయం గం॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు ఇ-వేలం వేదికపైన నిర్వహించబడుతుంది. వివరముల కొరకు ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్ ను సందర్శించగలరు. **ధరావత్తు మరియు డాక్యుమెంట్ సమర్పించుటకు ఆఖరు తేది: 27.03.2023 సా॥ 5.00 గం॥ల వరకు.**

(రూ. లక్షలలో)

లాటు నెం.	ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ధరావత్తు @10%
లాటు నెం-1 (లాటు నెం. 2&3 కలిపి)	ఈ క్రింది ఆస్తుల అన్నీ కలిపి ఒకే లాటుగా	181.36	18.14
లాటు నెం-2	ప్లాంట్ & మెషినరీ; ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఎక్విప్‌మెంట్, ల్యాబ్ ఎక్విప్‌మెంట్, ఆఫీస్ ఫర్నిచర్ మరియు ఎక్విప్‌మెంట్ మరియు ఇన్వెంటరి వగైరా	131.43	13.14
లాటు నెం-3	విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి మండలం, కోడూరు గ్రామం, సర్వే నెం. 206/26, 25, 29 & 30 లో లీజుకు తీసుకున్న భూమినందు నిర్మితమైన 22820 చ॥అ॥ల మెయిన్ షెడ్, ఆఫీస్ భవనం జనరేటర్ రూమ్, సెక్యూరిటీ పనివారల విశ్రాంతి & కేంటిన్, టాయ్ లెట్ బ్లాక్	49.93	5.00

నోట్ నెం.1 : (ఎ) షెడ్లు మరియు భవనములు రిజిస్టర్డ్ లీజు దస్తావేజు నెం.2334/14 తేదీ. 09-07-2014 ప్రకారం 14-07-2014 తేదీ నుండి అమలులోనికి వచ్చు విధంగా 20 సంవత్సరాలకాలం నకు లీజుకు తీసుకున్న 1.43 ఎకరాల విస్తీర్ణం లీజు భూమిలో నెలకు లీజు అద్దె రూ॥ 40,000/- చెల్లింపుపైన నిర్మించబడినవి. (బి) రోడ్డు ఏర్పాటు చేయు నిమిత్తం 0.35 ఎకరాల విస్తీర్ణం లీజు భూమి రిజిస్టర్డ్ లీజు దస్తావేజు నెం. 4273/2014 తేదీ. 28-07-2014 ప్రకారం 28-11-2014 తేది నుండి అమలులోనికి వచ్చు విధంగా 20 సంవత్సరాల కాలంనకు సంవత్సరమునకు లీజు అద్దె రూ॥ 6,000/- చెల్లింపు పైన తీసుకోబడినది. (సి) ఒక వేళ లాటు నెం.1 వేలం విజయవంతమైనచో, లాటు నెం.2 & 3నకు వేలం ఉండదు.
1) ధరావత్తును ఖాతాకు చెల్లించుట లేదా డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంక్ గ్యారంటీ ద్వారా చెల్లించవచ్చును.
2) ఇ-వేలంను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలాగే" మరియు "ఏమి ఉన్నదో అదే" పద్ధతిలో నిర్వహించబడును.
3) ఎట్టి కారణములు చూపకుండా ఏదైన బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లిక్విడేటర్‌కు హక్కు కలదు.
4) లిక్విడేటర్ యొక్క ముందస్తు అనుమతితో పరస్పర అనుకూలమైన తేదీ మరియు సమయంలో ఆస్తులు తనిఖీని నిర్వహించవచ్చు.
5) బిడ్ పెంపుదల విలువ రూ॥ 5.00 లక్షలు.

ఇ-వేలం వివరాలు కొరకు శ్రీ సుబ్బారావు, ఫోన్ నెం. 8142000061, ఇ-మెయిల్: subbarao@bankauctions.in లేదా శ్రీ ఆర్.యస్.రావు, ఫోన్: 9581611135 లేదా లిక్విడేటర్ ను సంప్రదించగలరు.

తేది : 12.03.2023
ప్రదేశం : హైదరాబాద్

సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి, లిక్విడేటర్,
శ్రీ నాయుడు బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్ నెం. IBBI/IPA-003/IP-N000161/2018-19/11952
Regd with IPA of ICAI; AFA valid up to 02.01.2024
ఇ-మెయిల్: ip.sreenaidubeverages@gmail.com
సంప్రదించవలసిన నెం. 9573622744

స్వేచ్ఛగా పట్టభద్రులంతా ఓటెయ్యండి..

- కట్టుదట్టమైన భద్రత ఏర్పాట్లు - పోలింగ్‌కు సర్వం సిద్ధం - కలెక్టర్, సీపీ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో - **విశాఖపట్నం** : ఈ నెల మార్చి 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా జరిగేలా, ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లుగా విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునతో కలిసి సీపీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని 43 లొకేషన్లలో 112 పోలింగు కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందనీ, 43 పోలింగు కేంద్రాల వద్ద ఎస్.ఐ స్థాయి అధికారిని నియమించామని, బందోబస్తు ఏర్పాట్లను నిరంతరం ముగ్గురు డి.సి.పిలు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని, బందోబస్తు నిమిత్తం ముగ్గురు డి.సి.పిలు, ఇద్దరు ఏ.డి.సి.పిలు, 10 మంది ఏ.సి.పిలు, 21 మంది సి.ఐ లు, 83 మంది ఎస్.ఐలు, 201 మంది ఏ.ఎస్.ఐ/హెచ్.సి లు, 405 మంది సివిల్ కానిస్టేబుళ్లు,142 మంది మహిళా కానిస్టేబుళ్లు, 148 మంది హోం గార్డులు, 133 మంది ఆర్మడ్ రిజర్వు సిబ్బంది తో సుమారు 1200 మంది, 02 ఏ.పి.ఎస్.పి ప్లటూన్లను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలను పారదర్శకముగా, శాంతియుతముగా నిర్వ హించేందుకుగాను 15 రూట్ మొబైల్స్, సి.ఐ స్థాయి అధికారి పర్యవేక్షణ లో 15 స్ట్రైకింగు ఫోర్సులను, ఏ.సి.పి స్థాయి అధికారి పర్యవేక్షణలో 06 స్పెషల్ స్ట్రైకింగు ఫోర్సులను, 20మంది ఉండే 03 రిజర్వు ఫోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందనీ, శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో 06 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నామనీ, 12 ఫ్లయింగ్ స్క్వాడ్ లతో ఓటింగ్ సమయంలో నిరంతరం పర్యవేక్షిస్తామనీ, 06 షాడో టీంలతో ఎల్లవేళలా నిఘా ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్లను ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి స్టేడియం వద్ద ఏ.సి.పి స్థాయి అధికారితో 77 మంది సిబ్బంది, 02 ఏ.పి.ఎస్.పి ప్లటూన్లతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. పోలింగు కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సిఆర్పిసి, సెక్షన్ 30 పోలీసుచట్టం అమలులో ఉంటున్నందున ఎవ్వరూ గుంపులుగా ఉండవద్దని, ప్రజలందరూ భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. పోలింగు కేంద్రాలకు 100మీటర్ల దూరంలో ఎటువంటి టెంటులు వేయకుండా చూడాలని, రెవెన్యూ సిబ్బంది సహకారంతో లైన్లు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులకు అదేశించారు. ఎన్నికల నిర్వహణలో చట్టంను ఎవ్వరు ఉల్లంఘించినా చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ తెలిపారు.

అడవి మంటలను అరికట్టాలి

విశాలాంధ్ర - **జీ.మాడుగుల** : మండలంలో అడవి మంటలను అరికట్టాలని చింతపల్లి డివిజన్ అటవీ శాఖ అధికారి సిహెచ్. సూర్యనారాయణ పడాల్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. వన్య మృగాలను సంరక్షించాలని, ప్లాస్టిక్ నిషేధించాలని, ఆయన సూచించారు. అదే విధంగా. అజాగ్రత్తే అడవి మంటలకు అతిపెద్ద కారణమని తెలిపే బోర్డులను పాతారు. జి.మాడుగుల నుంచి చింతపల్లి వరకు ఈ బోర్డులను పాతిపెట్టారు. ఈ కార్యక్రమంలో అన్నవరం అటవీ శాఖ సెక్షన్ అధికారి ఎస్ వెంకటరావు, ఎఫ్.బీ.వో శ్రీనివాస ప్రసాద్, ఏబిఓ జె. దివ్య పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - **నాతవరం** : జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఉగాది నాటికి ప్రారంభించాలని నాతవరం ఎంపీడీఓ యాదగిరీశ్వర రావు, హౌసింగ్ జేఈ జోగారావు అన్నారు. మండలంలో నాతవరం, గుమ్మడు గొంద, రాజుపేట అగ్రహారం గ్రామాల్లో జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వికె.గూడెం పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ గుడపర్తి అచ్చియ్య నాయుడు, వర్క ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

సిమ్లా టూర్‌కి గిరిజన విద్యార్థులు

విశాలాంధ్ర - **జికేవీధి** : సీఆర్పీఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో జీకేవీధి మండలంలోని మారుమూల ప్రాంతాల్లోని 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి సిమ్లా విహార యాత్రకు పంపించారు. ఈ మేరకు 14న జరిగే నెహ్రూ నేషనల్ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమంలో భాగంగా సిమ్లా విహారయాత్రకు జీకేవీధి మండలం నుండి 20 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు వారం రోజుల పాటు సిమ్లా, పరిసర ప్రాంతాలను సందర్శించి అక్కడ ఉన్న సంస్కృతి విధానాలను తెలుసుకునేందుకు పోలీసులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ డిఎస్పి భీరేంద్ర కుమార్, జీకే వీధి ఎస్సై కె.అప్పలసూరి, సిబ్బంది పాల్గొన్నారు.

150 మందికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర - **రాజవొమ్మంగి** : కాకినాడ అంజు కంటి హాస్పిటల్ వారు రాజవొమ్మంగి ఎంపిపి స్కూల్ ఆవరణలో సర్పంచ్ గొల్లపూడి రమణి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది, 150 మందికి వైద్యపరీక్షలు జరపామని, వారిలో 40 మందికి ఆపరేషన్ చేయాల్సి ఉందని వారిని కాకినాడ తరలిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అయితే ఈ వైద్యశిబిరం మధ్యాహ్నం ఒంటిగంట వరకే నిర్వహించడంతో వైద్యపరీక్షలకోసం వచ్చిన పలువురు నిరాశతో వెనుతిరిగారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - **గాజువాక సిటీ** : గాజువాక నియోజకవర్గం నడుపూరు హైస్కూల్, దుర్గవానిపాలెం ప్రాథమిక పాఠశాల, బాలచెరువు ప్రాథమిక పాఠశాల, గాజువాక హైస్కూల్, కణితి హైస్కూల్, అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ లో గల ఎం.ఎల్.సి ఎన్నికల పోలింగ్ బూత్ లను సందర్శించిన బీజేపి జిల్లా ఇంచార్జ్ కోడూరు లక్ష్మీనారాయణ గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు (కేవిఎస్ఆర్) ఎన్నికల ఇంచార్జ్ దేనంకొండ. కృష్ణంరాజు తదితరులు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో గల పట్టభద్రులందరూ తమ విలువైన ఓటును వినియోగించు కోవాలని అన్నారు. చివరిరోజు ప్రచారంలో బాగంగా పలువురు ఓటర్లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు పీవీఎన్ మాధవ్‌కి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు, 87వ వార్డు అధ్యక్షులు సోంబాబు, పెదగంట్యాడ మండల అధ్యక్షులు కిలాని ముసలయ్య, నాతయ్యపాలెం మండల అధ్యక్షులు కే.అప్పలరాజు, రాష్ట్ర ఎస్సి మోర్చా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్లుకోమా వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - **అనకాపల్లి** : ఈ నెల 12 నుండి 18వ వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లుకోమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జి.వి.రమణ కుమార్ తెలిపారు. జిల్లా అంధత్వ సంస్థ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గ్లుకోమియా వ్యాధి నివారణ కేంద్రాలు, ఆసుపత్రులందు ప్రత్యేక కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. 45 ఏళ్ల పైబడిన వారు రక్తపోటు, మధుమేహ వ్యాధి ఉన్నవారు, వయోవృద్ధులు తప్పనిసరిగా ప్రతి ఏడాది సంపూర్ణ కంటి పరీక్ష చేయించుకోవాలన్నారు. దీనివలన శాశ్వత అంధత్వం రాకుండా నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో గల పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కంటి ఆసుపత్రుల వారిచే కంటి పరీక్షల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తద్వారా జిల్లాలో అందత్వ నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

జనుము పంటపై రైతులు ఆసక్తి

విశాలాంధ్ర - **మాకవరపాలెం** : వరి మాగాణుల్లో రబీ పంటగా జనుము సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. గతంలో ఖరీఫ్ వరి పైరు కోసిన తర్వాత మినుము, పెసర విత్తనాలు చల్లేవారు. అయితే తెగుళ్లు ఆశించి కనీస దిగుబడి కూడా రాకపోవడంతో చాలా మంది రైతులు అపరాల సాగుకు స్వస్తి పలికారు. గ్రామాల్లో పాడి పశువుల పెంపకం క్రమేణా పెరగడంతో మాగాణి లేదా నీటి వసతి ఉన్న భూములు లేని పాడి రైతులు పశువులకు మేత కోసం జనుము కొనుగోలు చేస్తున్నారు. దీంతో జనుము పంట ద్వారా మంచి ఆదాయం వస్తుండటంతో ఈ ఏడాది చాలా మంది రైతులు ఈ పంటను వేశారు. ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్న జనుము పైరును కోత కోస్తున్నారు. ఎండిన తర్వాత పశువులకు వరి గడ్డితో పాటు మేపుతామని రైతులు చెబుతున్నారు. కాగా ఖరీఫ్ ఆరంభంలో పచ్చిరొట్ట ఎరువు కోసం పలువురు రైతులు జనుము విత్తుతుంటారు. దీంతో విత్తనాలకు గిరాకీ అధికంగా ఉంది. కిలో రూ.100 ధర పలుకుతుండటంతో కొంత మంది రైతులు జనుము కాయలు ఎండిన తర్వాత కోసి నూర్చుతున్నారు. కిందపాటులో ఉండే కాడలు ఆకులను పశువుల మేతగా వినియోగిస్తున్నారు.

కార్పెంటర్‌ల సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - **ఎటపాక** : ముంపు మండలలా కర్పెంటర్ల సమస్యలు గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని తన పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలు వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముంపు మండల కార్పెంటర్ యూనియన్ చింతూరు డివిజన్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పెంటర్లకు చేయూతను ఇచ్చి వారికి ఆర్థిక ఉపాధి కల్పించాలని, ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆదరణ పథకం నేటికీ అబ్దిదారులకు అందని ద్రాక్షగా మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చేతి వృత్తి వారికి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి ఆర్థిక ఉపాధి కల్పిస్తున్నారు తప్ప కర్పెంటర్లు మాత్రం పట్టించుకోవడం లేదని అని విమర్శించారు. ముంపు మండల కార్పెంటర్ లు ఆదరణ పథకం క్రింద మంజూరు అయ్యే ఉడ్ వర్కు టూల్స్ కి ఒక్కో కార్పెంటర్ వద్ద నుంచి మూడు వేలు నగదు ను మండల అభివృద్ధి అధికారి కి చెల్లించిన ఇంతవరకు ఆదరణ పథకం మంజూరు కాలేదని పేర్కొన్నారు. కనీసం ఆ పథకం మంజూరు కాకపోయినా చెల్లించిన నగదైనా తిరిగి లబ్ధిదారులకు ఇప్పించాలని ఆయన కోరారు.

పారదర్శకంగా సమగ్ర భూ రీసర్వేకు చర్యలు

నాతవరం తహశీల్దార్ కనకారావు

విశాలాంధ్ర - **నాతవరం** : సమగ్ర భూరీసర్వే పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని నాతవరం తహశీల్దార్ పి.కనకారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 38 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేశామన్నారు. సరుగుడు రెవెన్యూ గ్యాప్ ఏరియా ప్రాంతం కావడంతో డ్రోన్ సర్వే చేయలేదన్నారు. ఇంత వరకు రీసర్వే పూర్తి చేసిన నాలుగు రెవెన్యూ గ్రామాల్లో రైతులకు పాసు పుస్తకాలు జారీ చేశామన్నారు. మిగతా మూడు గ్రామాల్లో త్వరలో ఇస్తామన్నారు. రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో ఏమైనా లోపాలుంటే రైతులు సరి చేసుకోవడానికి ప్రభుత్వం మరలా అవకాశం కల్పించిందన్నారు.

పాపికొండలకు పర్యాటకుల పోటు

విశాలాంధ్ర - **దేవీపట్నం** : గోదావరి నదీ విహారానికి అధిక సంఖ్యలో పర్యాటకులు తరలి వెళుతున్నారు.శని వారాలు సెలవు దినాలు కావటంతో పాపికొండల అందాలు గోదావరి నదీ సోయగాలు ఆస్వాదించేందుకు పర్యాటకులు వ్యయ ప్రయాసలు కోర్చి వస్తుంటారు. దేవీపట్నం మండలంలోని గొందూరు మాతృశ్రీ గండి పోచమ్మ ఆలయం వద్ద ఉన్న బోటు పాయింట్ నుంచి పర్యాటకులు శనివారం ఉదయం మూడు బోటులలో సుమారు 350మంది తరలి వెళ్ళినట్టు అధికారులు తెలిపారు అంతకు ముందు పర్యాటకులు గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బయలు దేరి వెళ్లారు పోలవరం ప్రాజెక్టు ముంపు తో కనుమరుగు అవుతున్నా పాపికొండల అందాలను కనులారా వీక్షించటానికి రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు గత గోదావరి ప్రమాద అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జలవనరుల శాఖ రెవెన్యూ పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు.

సుధాకర్‌ను గెలిపిస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి

పెదబరడ సర్పంచ్ గోపాల్

విశాలాంధ్ర - **చింతపల్లి** : వైకాపా బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను పట్టభద్రులైన ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులు, కార్మికులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపయోగం ఉంటుందని పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్, బెన్నవరం సచివాలయం కన్వీనర్ బచ్చుల బొజ్జన్న దొర లు అన్నారు. శనివారం ఆ పంచాయతీల పరిధిలోని ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ముద్రించిన కరపత్రాలు విద్యావంతులు, ఉద్యోగులు, కార్మికులకు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వైకాపా ప్రభుత్వ హాయంలో ఉత్తరాంధ్ర ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. అదే విధంగా ఉద్యోగులు, నిరుద్యోగ పట్టబద్రులు సమస్యలపై శాసనమండలిలో మన్య ప్రాంత గళాన్ని వినిపించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంతవరకు గెలుపొందిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీలు నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యావంతులు ఎదుర్కొంటున్న ఏ సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని, పేరుకే ఎమ్మెల్సీలుగా కొనసాగారన్నారు. అటువంటి అధికారంలో లేని పార్టీల అభ్యర్థులకు వేసే ఓటు వృధా అవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీజేపీ అభ్యర్థి మాధవ్ గెలుపు నల్లేరు మీద నడకే

బీజేపీ నాయకులు తోట నగేష్

విశాలాంధ్ర - **పాయకరావుపేట** : ఈనెల 13న జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలబడిన పీవిఎన్ మాధవ్ గెలువు నల్లేరు మీద నడక లాంటిదని బిజెపి నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ రాజకీయ కుటుంబం నుండి వచ్చిన మాధవ్‌కు ఎమ్మెల్సీ పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఈప్రాంత సమస్యలపై పరిష్కారానిని కృషి చేశారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ఈప్రాంతంలో బిజెపి ఎమ్మెల్సీ ఉంటే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించామని అందరూ కూడా బిజెపి అభ్యర్థి మాధవ్‌కు ఓటు వేసేందుకు సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. పట్టబద్రులైన ఓటర్లు వారి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటవ నెంబరుపై ఓటు వేసి మాధవ్‌ను గెలిపించాలని తోట నగేష్ కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంచా నాగ మల్లేశ్వరి, నాయకులు పక్కుర్తి అప్పలరాజు, ఇంజరపు సూరిబాబు, పెంకే శ్రీను, వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో విపత్తుల ఎగ్జిబిషన్‌ను తిలకించిన మేయర్

- విశాఖలో తీర ప్రాంత భద్రతకు డ్రోన్లు...
- త్వరలో టాటా గ్రూప్ ద్వారా జీవీఎంసీకి ప్రత్యేక వాహనం

విశాలాంధ్ర బ్యూరో - **విశాఖపట్నం** : విపత్తులు సంభవించినప్పుడు వాటి నివారణ కొరకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ (ప్రదర్శన)ను తిలకించామని విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన జాతీయ విపత్తుల నివారణ సదస్సు రెండో రోజు పాల్గొన్నారు. అక్కడ వివిధ రాష్ట్రాలు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ను తిలకించడంతో పాటు ప్రతినిధుల్ని విపత్తుల నివారణపై ఆమె క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముంబయి కేంద్రంగా టాటా గ్రూప్ ప్రతినిధి సారంగతో కలిసి విశాఖలోనూ పీపీపీ పద్ధతిలో విపత్తుల నివారణలో ప్రభుత్వ అనుమతి తీసుకొని కలిసి పని చేసేందుకు చర్యలు ప్రారంభిస్తామన్నారు. ధ్రువ ఈఏసీ కంపెనీ డ్రోన్లను ఉపయోగించి తీర ప్రాంత రక్షణకు సర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటామని, తీర ప్రాంతం వెంబడి ప్రమాదం ఉన్నచోటల్లా ప్రజల్ని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. జాతీయ విపత్తుల నివారణ సంస్థ, జీవీఎంసీ కలిసి ఒక పైలట్ ప్రాజెక్టును చేసేందుకు యోచిస్తున్నామన్నారు. భారత్ లో విశాఖలోనే తొలిసారి డ్రోన్లను ఉపయోగించి తీర ప్రాంత భద్రత కోసం చర్యలు చేపడతామని మేయర్ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కోస్టల్ ప్రాంతమంతా డ్రోన్లను ఉపయోగించి పరిశీలన చేసి ప్రమాద స్థలాల్ని గుర్తించి, తద్వారా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా టాటా గ్రూప్ సంస్థ జీవీఎంసీకి ఆధునిక అంబులెన్స్ ను సమకూర్చనున్నట్టు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ సెక్రటరీ ఆలోక్ కుమార్, అడిషనల్ సెక్రటరీ ఆలోక్, ఎండీఎంఏఆర్ఆర్ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల సభ్యులు పాల్గొన్నారు.

చినభీంపల్లి పాఠశాలకు మహర్ధశ

విశాలాంధ్ర - **దేవీపట్నం** : జగన్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తూ సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఈ రోజుల్లో ఏళ్ళ తరబడి పూరిపాక నే శరణ్యం గా అక్కడ చిన్నారులు కనీస సౌకర్యాలు కు నోచుకోక పాఠాలతో పాటు కష్టాలను కూడా చవిచూడటం అలవాటు చేసుకున్నారు. దేవీపట్నం మండలం ఇందుకూరు పంచాయతీ చినభీం పల్లి గ్రామంలో ఉన్న ఈ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్వం ఎయిడెడ్ పాఠశాల కావటం తో విద్యాశాఖ సవతి తల్లి చూపు చూస్తూ వచ్చింది. తర్వాత గిరిజన సంక్షేమ శాఖ స్వాధీనం చేసుకుంది. యాజమాన్యాలు మారినా అనాదిగా ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నా చిన్నారుల దుస్థితి మారలేదు. 1నుంచి 5తరగతుల వరకు సుమారు 40మంది వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఎవ్వరూ పట్టించుకోని సమయంలో మీడియా ఆ పాఠశాల దుస్థితి ని కథనాలు తో బాహ్య ప్రపంచానికి పరిచయం చేసింది.దీంతో స్పందించిన స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలకు చేతిపంపు ను ఏర్పాటు చేశారు. చుట్టూ దుర్భేద్యమైన పరిసరాల్లో మట్టితో నింపి అపరిశుభ్రమైన పరిసరాలతో దోమలు బారీన పడి చిన్నారులు అనారోగ్యం కు గురౌతుండగా దోమలు మందు పిచికారి చేయించారు.కనీస సౌకర్యాలు కల్పించారు. దీంతో స్పందించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాఠశాల పక్కా భవనం కు రూ 3 లక్షలు ,జిల్లా కలెక్టర్ రూ 3 లక్షలు మంజూరు చేయగా, రంపచోడవరం ఎమ్మెల్యే నాగూలాపల్లి ధనలక్ష్మీ సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్ళటంతో సిఎం జగన్ నాడు బినేడు లో మరో రూ 12 లక్షలు మంజూరు చేసినట్టు తెలుస్తోంది. కాగా నిధులు మంజూరు పై ప్రజాప్రతినిధులు గోప్యం గా ఉంచుతున్నట్టు సమాచారం.మీడియా పుణ్యమా అంటూ తమ పాఠశాల కు మహర్ధశ పట్టడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

గోదావరి డెల్టాకు డొంకరాయి జలాశయం నుంచి నీటి విడుదల

సీలేరు కాంప్లెక్స్ ఎస్ఈ ప్రశాంత్‌కుమార్

విశాలాంధ్ర - **సీలేరు** : గోదావరి డెల్టాలో రబీ వరి సాగు అవసరాల నిమిత్తం డొంకరాయి జలావయం నుంచి 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని సీలేరు కాంప్లెక్స్ సూపరిండెంటెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ఏపి జెన్‌కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డొంకరాయి జలాశయం నుంచి నేరుగా మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. దీంతో పాటు పొల్లూరులో జలవిద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలయ్యే 4300 క్యూసెక్కులతో కలిపి మొత్తం 7300క్యూసెక్కుల నీటిని గోదావరి డెల్టాకు సరఫరా చేసినట్టు పేర్కొన్నారు. జెన్‌కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్చి 8వ తేదీ నుంచి డొంకరాయి జలాశయం ద్వారా నీటి విడుదలను నిలిపివేశామని చెప్పారు. అయితే పొల్లూరు విద్యుత్ ఉత్పత్తి అనంతరం వచ్చే నీరు రబీ వరి పంటకు చాలడం లేదని, యధావిధిగా డొంకరాయి నుంచి కూడా నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరడంతో డొంకరాయి జలాశయం నుంచి రెండు గేట్ల ద్వారా 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. పొల్లూరులో విద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలయ్యే 4300 క్యూసెక్కులతో కలిపి మొత్తం 6800 క్యూసెక్కులు గోదావరి డెల్టాకు వెళుతుందని తెలిపారు. ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్‌లో(బలిమెలలో ఏపి వాటాతో కలిపి) 25 టిఎంసిల నీరు అందుబాటులో ఉందని, బలిమెల జలాశయం నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని వినియోగించుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం

- పగడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు
- జిల్లావ్యాప్తంగా 49 పోలింగ్ కేంద్రాలు
- 42 వేల 714 మంది ఓటర్లు

విశాలాంధ్ర బ్యూరో - **అనకాపల్లి** : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నామినేషన్ దాఖలు చేసిన దగ్గర నుండి అభ్యర్థులు వారికి మద్దతుగా ఉన్న రాజకీయ పార్టీలు గత కొద్ది రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ ఎన్నికలను అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఛాలెంజ్గా తీసుకున్నాయి. ప్రభుత్వం మీద రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుందని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తూ, వచ్చే సాధారణ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటూ వస్తున్నారు. వైసీపీపై వ్యతిరేకత లేదని నిరూపించుకోవడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థినీ గెలిపించే పనిలో వైసిపి నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు వైసీపీపై వ్యతిరేకత లేదని నిరూపించుకోవడానికి కూడా ఇదొక అవకాశం గా అధికారి పార్టీ భావిస్తుంది. అధికార పార్టీ ఓటర్లను ప్రలోభాలు గురిచేస్తుందని టిడిపి ఆరోపిస్తే అదే స్థాయిలో వైసిపి కూడా కౌంటర్ ఇస్తుంది. అధికార పార్టీలో ఉన్న పెద్ద నాయకులు సైతం తాము మద్దతు ఇచ్చిన అభ్యర్థి గెలుపునకు తీవ్రంగానే ప్రయత్ని స్తున్నారు. అధికార ప్రతిపక్ష ఎలా ఉంటే ఒకవైపు పిడిఎఫ్ అభ్యర్థి, మరోవైపు బిజెపి మద్దతు పోటీ చేస్తున్న అభ్యర్థి ఎవరికి వారు ప్రచారం చేసుకుంటూ, హామీలు ఇస్తూ సాగుతున్నారు. ప్రచార పర్వం ముగియడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను ఆకర్షించే పనిలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. 13న జరిగే ఎన్నికల కోసం జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేసింది. జిల్లా వ్యాప్తంగా 49 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఇప్పటికే ఆయే కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని కూడా తరలించారు. జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఎన్నికలు ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు. ఎన్నికల నిర్వహణపై సూచనలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, ఘర్షణలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

14న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర - **రాజవొమ్మంగి** : రాజవొమ్మంగి ఎంపీడీఓ ఆఫీస్ వద్ద ఎంఈఓ తాత బ్బాయి దొర అధ్యక్షతన ఈ నెల 14వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం కోసం రాజవొమ్మంగి, జడ్డంగి, లాగరాయి పిహెచ్సి వైద్యుల తో పాటు, పాఠశాలల ఉపాధ్యా యుల తో సమావేశం నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో రాజవొమ్మంగి డాక్టర్ లిఖిత మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ స్కూల్‌లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం తర్వాత ఆల్బెండజోల్ 400 మీ.గ్రా. మాత్రలను వేయవచ్చని, అలాగే పిల్లకు పరిసరాల పరిశుభ్రత, శరీర శుభ్రత పై అవగాహన కల్పించాలని, భోజనానికి ముందు, బాత్రూంకి వెళ్లిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవాలని, తప్పనిసరిగా షూ ధరించాలని, ప్రతి పాఠశాలలో తెలియజెప్పి మార్చి 14న పిల్లలకు ప్రతి పాఠ శాలలో మాత్రలు వేసే కార్యక్రమం జయప్రదం చేయా లని డాక్టర్ యామిని తెలిపారు. ఈ కార్యక్రమంలో యమిని, లాగరాయి డాక్టర్ ఉషశ్రీ, పలువురు ఉపాధ్యా యులు వైసీపీ నాయకుడు నాగులపల్లి కుశరాజు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఆదేశాలు బేఖాతర్......!

విశాలాంధ్ర - **గోపాలపట్నం** : ఉత్తరాంధ్రతో పాటు దేశ, విదేశ ఆరాధ్య దైవం శ్రీవరాహాలక్ష్మీనృసింహ స్వామివారి దర్శనంకు వచ్చే భక్తులు సంప్రదాయ వస్త్ర ధారణ తప్పని సరి అని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీచేసిన సంగతి పాఠకులకు విదితమె. అయినప్పటి సింహచలం దేవస్థానంలో సంప్రదాయ వస్త్ర ధారణ పై అధికారులు దృష్టి సారించక పోవటం విచారకమా లేఖ దేవాదాయ శాఖ ఆదేశాలు బేఖాతర అని స్థానికులు, కొంత మంది సిబ్బంది, భక్తులు అంటున్నారు. దేవాదాయ శాఖ విన్నపాలను కొంత మంది భక్తులు పట్టించుకోవడం లేదు. వింతవింతగా దుస్తులు ధరించి శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దర్శనానికి వస్తున్నారు. సంప్రదాయాన్ని పాటించాలనే విజ్ఞప్తిని పెడచెవిన పెడుతున్నారు. దేవాదాయ శాఖ రూపొందించిన నిబంధనలకు విరుద్ధంగా కురచ దుస్తులు ధరిస్తున్నారు. ఎదుటివారి ఏకాగ్రతను పాడుచేస్తున్నారు. కురచదుస్తులు, నిక్కర్లు, బనియన్లు, చేతులు లేని పైదుస్తులు, శరీర భాగాలు కనిపించే అసభ్యకరమైన వస్త్రాలను రాష్ట్ర దేవాదాయ శాఖ నిషేధించింది. భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ రీతిలో దుస్తులు ధరించి రావాలని విన్నవిస్తోంది. అయినా పలువురు భక్తులు పట్టించుకోవడం లేదు. నిబంధనలు రూపొందించిన దేవాదాయ శాఖ పట్టించుకోని భక్తుల పట్ల ఇక్కడ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నిబంధనలు తెలుసుకున్న పరదేశీయులు మాత్రం సంప్రదాయ వస్త్రాలను కొనుగోలు చేయడంతో పాటు ధరించే విధానాన్ని తెలుసు కుంటున్నారు. ఇటీవల జపాన్, రష్యా దేశాల నుంచి వచ్చిన విదేశీయ భక్తులు సంప్రదాయ వస్త్రధారణలోనే కనిపించారు. తిరునామం కూడా ధరించారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

48 గంటల పాటు ప్రచారం నిషేధం : కలెక్టర్ మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : : జిల్లాలో ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ జరిగే రోజు ముగింపు సమయం సాయంత్రం 4 గంటలకు ముందు 48 గంటల పాటు అనగా మార్చి 11వ తేది సాయంత్రం 4 గంటల నుండి 13వ తేది సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ స్వభావంతో కూడిన సందేశాలతో ప్రచారం చేయడం గాని , ఫోన్ కాల్స్ , పబ్లిసిటీ లేదా అభ్యంతరకరమైన బల్క్ %ఎమ్మ్% (షార్ట్ మేసేజ్ సర్వీసెస్) లను పంపడాన్ని నిషేధిస్తూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా ఎ మల్లికార్జున తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని పోలింగ్ అభ్యర్థులతో పోలింగ్ మరియు ఎన్నికల నియమావళి పై సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా పంపే బల్క్ %ఎమ్మ్%లపై ఏదైనా ఉల్లంఘన జరిగితే ఎన్నికల నేరంగా తీవ్రంగా పరిగణించబడి సంబంధిత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడ తాయన్నారు. లిక్కర్ పై నిషేధం విధించడం జరిగిందని తెలిపారు. ఓటింగ్ వేయు విధానంపై అభ్యర్థులకు వివరించారు. బ్యాలట్ పేపర్ పై మొదటి ప్రాధాన్యత సంఖ్య ఒకటి తప్పనిసరిగా వేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది ఇచ్చిన వైలెట్ స్కెచ్ పెన్ తో మాత్రమే నంబర్స్ వేయాలన్నారు. ఆరు జిల్లాలలో మొత్తం 331 పోలింగ్ కేంద్రాలలో 13 వ తేది ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం. ల వరకు ఓటింగ్ జరుగుతుందని , 4 గం. ల వరకు పోలింగ్ కేంద్రం లోపల ఉన్న అందరు ఓటర్లకు ఓటు వేసే అవకాశం ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రం నకు 100 మీటర్ల లోపలకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవని అన్నారు. అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్ల కొరకు సంబంధిత పోలింగ్ కేంద్రం లో 12 వ తేది సాయంత్రం నుండి ఫారం 10 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కౌంటింగ్ ఏజెంట్ల కొరకు ఫారం 18 ద్వారా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి

విశాలాంధ్ర - సీలేరు : వేసవి రావడంతో రోజురోజుకు డిమాండ్ పెరుగుతుందని, ప్రస్తుతం 230 నుంచి 240 మిలియన్ యూనిటు డిమాండ్ ఉందని, ఈ నేపధ్యంలో డిమాండు తగిన విధంగా ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఏపీ జెన్‌కో డైరక్టర్ ఎంవి.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రైవేటు సెక్టార్ నుంచి విద్యుత్తును కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఏపీ జెన్‌కో పరిధిలో కొత్త ప్రాజెక్టులపై దృష్టిసారించామని, అందులో భాగంగా ధర్మల్ జలవిద్యుత్ కేంద్రాల్లో కృష్ణపట్నం ధర్మల్ విద్యుత్ కేంద్రం(నెల్లూరు)లో 800 మెగావాట్లు సామర్థ్యం గల యూనిట్, డాక్టర్ నార్ల తాతారావు ధర్మల్ విద్యుత్ కేంద్రం(విజయవాడ)లో మరో 800 మెగావాట్లు యూనిట్‌లు వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం కాలం మారుతున్న తరుణంలో పునరుత్పాదకశక్తినిచ్చే ప్రాజెక్టులకు ఆదరణ ఉందని సీలేరు కాంప్లెక్స్‌లో పొల్లూరులో ఒక్కొప్పటి 150 మెగావాట్లు సామర్థ్యం గల రెండు యూనిట్లుతో రెండో దశ నిర్మాణం ప్రతిపాదించామని, ఇందుకు సంబందించిన అనుమతులు వచ్చాయని, అదేవిధంగా పోలవరం వద్ద 12 యూనిట్లుతో జలవిద్యుత్ కేంద్రం నిర్మిస్తున్నామని, అందులో మొదటి యూనిట్ 2024 అందుబాటులోకి వస్తుందని, జలవిద్యుత్ కేంద్రం 2026కు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని ఆయనన్నారు. గోదావరి డెల్టాలో వరి పైరు వికసించే దశలో ఉండటంతో వారికి నీరు సరిపోకపోవడంతో సీలేరు మీద ఒత్తిడి పెరుగుతుందని, దీంతో ఉన్నత స్థాయిలో చర్చలు జరిపి నీటి విడుదల చేస్తున్నామని, మార్చి వరకూ 7300 క్యూసెక్కులు విడుదల చేసామని మరలా మార్చి 10 నుంచి 2300 క్యూసెక్కులు చొప్పున నీటిని గోదావరి డెల్టాకు నీరు విడుదల చేస్తున్నామని, ఈ నెలాఖరువరకూ నీటి విడుదల కొనసాగిస్తామని తెలిపారు. మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించామన్నారు. సీలేరు సంస్థ స్టోరేజీ ప్రాజెక్టు నిర్మాణంపై ఏప్రిల్ 1న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి సమగ్ర డీసీఆర్ వచ్చిందని, దీన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని, టెక్నో ఎకనమీ క్లియరెన్స్ కూడా ఈ నెలలో రానుందని, దీంతో బాటు అటవీశాఖ మరియు పర్యావరణ అనుమతులు కోసం అడిగామని, సాధ్యమైనంత తొందరలో అనుమతులు వస్తాయని సంచాలకుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

మచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : పరిధిలోగలజి ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సయుక్తంగా నిర్వహిస్తున్న మచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని ఏపీ జెన్కో డైరెక్టర్ హైడల్ ఎం వి సత్యనారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఇటీవల మరమ్మతుల గురైన టి పి డ్యామ్ ట్రాస్ రాక్ లైన్లు ఆయన పరిశీలన చేశారు,ఈ సందర్భంగా ఏపీ జెన్కో డైరెక్టర్ హైడల్ మాట్లాడుతూ ఆరో నెంబర్ జనరేటర్ గత ఆరు నెలలుగా మరమ్మత్తుల గురై ఇంతవరకు వినియోగంలోకి తీసుకొని రాక పోవడంపై ప్రాజెక్టు ఉద్యోగులు కార్మికులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి వచ్చే వేసవి నాటికి పూర్తిస్థాయిగా ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్ట్ ఉద్యోగులకు సూచించారు,గత ఆరు నెలలుగా నిలిచిపోయిన ఆరవ నెంబర్ జనరేటర్ మరమ్మతులు చేయడానికి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని ఆయన సూటిగా ప్రశ్నించారు,నిలిచిపోయిన ఆరో నెంబర్ జనరేటర్ ను మరమ్మతులు చేసే వినియోగంలోకి తీసుకువచ్చేందుకు పనులు పూర్తి చేయాలని ఆయన ప్రాజెక్ట్ ఉద్యోగులకు సూచించారు, విద్యుత్ కేంద్రంలో వివిధ విషయాలపై ఉద్యోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు, ప్రాజెక్టలో ఉద్యోగులు కార్మికుల అప్రమత్తంగా ఉండాలని నిరంతరం విద్యుత్ కు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉద్యోగస్తులపై కార్మికులపై ఉందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సిఈఓ శ్రీధర్,ఎస్ ఈ,కె.వి నాగేశ్వరరావు,ఈఈ టెక్నికల్ మోతుగూడెం, బాలకృష్ణ, ఈ ఈ సివిల్ సీలేరు,బాబురావు, ఈ ఈ,వనక ఢిల్లీ, బి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం : జేసీ శివ శ్రీనివాసు

విశాలాంధ్ర బ్యూరో -ఏఎస్ఆర్ జిల్లా:- పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నామని సంయుక్త కలక్టర్ జే. శివ శ్రీనివాసు తెలిపారు. శనివారం తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాటశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని జేసి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఇప్పటికే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఇతర సామగ్రి జిల్లాకు చేరుకుందని, వాటిని పరిశీలించటం కూడా పూర్తయిందన్నారు. ఆదివారం ఉదయం నుండి తలారిసింగి పాటశాల నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించటానికి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయన్నారు. పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాలలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని, ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు పోలింగ్ అధికారులు చొప్పున (ఒక పోలింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులు) విధులు కేటాయించటం జరిగిందన్నారు. మొత్తంగా రిజర్వ్ తో సహా 36 మంది పోలింగ్ అధికారులు, 36 మంది సహాయ పోలింగ్ అధికారులు, 72 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించటం జరిగిందన్నారు. అదేవిధంగా 18 మంది మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కేస్టింగ్ కు 15 మంది వీడియోగ్రాఫర్లను నియమించటం జరిగిందన్నారు. అదేవిధంగా, మొత్తం పోలింగ్ కేంద్రాలను ఐదు జోన్లు, ఐదు రూట్లుగా విభజించి ఐదుగురు జోనల్, ఐదుగురు రూట్ అధికారులతో పాటు అదనంగా ఆరుగురు ప్రత్యేకాధికారులను నియమించారని తెలిపారు.

ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం

విశాలాంధ్ర - చింతపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైకాపా అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపీపీ అనూష దేవి లు శనివారం ఆ పార్టీ వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, మండల అధ్యక్షుడు మోరి రవి, కె అంగద రావు, తిరుపతిరావులతో కలిసి మండలంలోని అంజలి శనివారం, తాజంగి, కిటుముల, ఎర్రబొమ్మల పంచాయతీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అదే క్రమంలో వేపాడ చిరంజీవి రావు కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలంటూ తెదేపా శ్రేణులు శనివారం మన్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వైకాపా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందాలంటే సుధాకర్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ఆయన కృషి చేస్తారని కొనియాడారు. ఓటు హక్కు కలిగిన విద్యావంతులు ఆలోచన చేసి మొదటి ప్రాధాన్యత ఓటు సుధాకర్ కు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మన్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అదే క్రమంలో తెదేపా శ్రేణులు కూడా వేపాడ చిరంజీవి రావు విజయం కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సుంకరమెట్ట డీ.ఆర్ డిపోలో రేషన్ లబ్ధిదారుల అగచాట్లు

- అగచాట్లు పడుతున్న లబ్ధిదారులకు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - అరకులోయ : అరకు లోయ గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ పరిధిలో సుంకరమెట్ట జిసిసి డిపోలో బియ్యం పొందడానికి లబ్ధిదారులు అనేక అగచాట్లు పడుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పేరుతో వాహనాలు ప్రారంభించినప్పటికీ అవి కొన్ని డిపోలకే పరిమితం అవుతున్నాయి. అనేక డిపోల్లో లబ్ధిదారులు వేయ ప్రయాసలు కోర్చి డిపోల వద్దకు వెళ్లి రేషన్ పొందవలసిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి నిదర్శనమే సుంకరమెట్ట రేషన్ డిపో అని పేర్కొనవచ్చు. ఈ డిపో పరిధిలో దండబాడు, కిన్నంగూడ, బెడ్డగూడ, దొడగూడ, సంఘం వలస, తోట వలస, దాబుగూడ, దుక్కగుడ తదితర గ్రామాల లబ్ధిదారులు సుదూర ప్రాంతంలో ఉన్న సుంకరమెట్ట డిపోకు వెళ్లి రేషన్ సరుకులు పొందవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రకటనలో పత్రికలకే పరిమితం అవుతున్నాయని ఇంటింటికి రేషన్ ఎక్కడ కానరాలేదని దీనివలన వ్యయ ప్రయాసలు కోర్చి సుంకరమెట్ట డిపోకు వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవాల్సి వస్తుందని గిరిజన లబ్ధిదారులు వాపోతున్నారు. అంతేకాకుండా గత రెండు నెలలుగా దండబాడు గ్రామం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదని ఆ గ్రామానికి చెందిన లబ్ధిదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సుంకర మెట్ట డిపోలో రేషన్ సరుకులు తీసుకోవడానికి ఇంటింటికి రేషన్ పేరుతో వాహనాలు డిపోకు ఎందుకు వాహనం సమకూర్చారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. లబ్ధిదారులకు అనుకూలంగా ఉండేందుకే ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పేరుతో వాహనాలు సమకూర్చుందని అయితే సుంకరమెట్ట డిపో పరిధిలో గత మూడు నెలలుగా డిపోలోనే రేషన్ పంపిణీ జరుగుతుంది తప్ప వాహనం ఏ రోజు గ్రామాలకు రాలేదని గిరిజనులు పదు తున్నారు. జిసిసి ఉన్నతాధికారులు పట్టించు కోకపోవడం వలన సుంకరమెట్ట డిపో పరిధిలో పలు గ్రామాల గిరిజనులు నాన్న అగచాట్లు కష్టాలు పడుతూ రేషన్ పొందవలసి వస్తుందని ఆయా గ్రామాల లబ్ధిదారులు తెలుపుతున్నారు. మండల పౌరసరపరాల అధికారులు మౌనంగా ఉండడం జిసిసి అధికారులు పట్టించుకోకపోవడం వలన సుంకరమెట్ట డిపో పరిధిలోని లబ్ధిదారులు కష్టాలు పడవలసి వస్తుందని లబ్ధిదారులతోపాటు పలు రాజకీయ పక్షాల నేతలు ప్రజా సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. సుంకరమెట్ట డిపో పరిధిలోనీ ఎనిమిది గ్రామాల రేషన్ కార్డులను జనం గూడా రేషన్ డిపోకు బదిలీ చేసి ఆ డిపోలోనే రేషన్ పంపిణీ చేయాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో జనం కూడా డిపో నుండే రేషన్ సరుకులు పొందే వారమని తదుపరి పలు మార్పుల వలన శుంకరమెట్ట డిపోకు వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వస్తుందని పది కిలోమీటర్ల ఆపసోపణాలు పడుతూ అనేక అగచాటులకు సమయంతో పాటు ధనాన్ని కూడా వృధా చేసుకోవలసి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ స్పందించి సుంకరమెట్ట డిపో పరిధిలో గ్రామాల ఎదుర్కొంటున్న రేషన్ కష్టాలను గుర్తించి సమస్యకు పరిష్కారం చూపాలని గతంలో మాదిరిగానే జనం కూడా డిపోలోనే రేషన్ పంపిణీ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.

డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన టాటా టెక్నాలజీస్

విశాలాంధ్ర- విశాఖ సిటీ : సుప్రసిద్ధ అంతర్జాతీయ ఇంజినీరింగ్ సేవల కంపెనీ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తమ డ్రాఫ్ట్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద సమర్పించింది. ఇది ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిజిటల్ సొల్యూషన్స్‌ను అంతర్జాతీయంగా ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులకు అందిస్తుంది. ఈ కంపెనీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)లో భాగంగా 95,708,984 ఈక్విటీ షేర్లను నగదు కోసం విక్రయించనున్నారు. ఈ ఆఫర్‌లో భాగంగా టాటా మోటర్స్ లిమిటెడ్ 81,133,706 ఈక్విటీ షేర్లను, అల్ఫా టీసీ హెూల్డింగ్స్ పీటీఈ లిమిటెడ్ 9,716,853 ఈక్విటీ షేర్లను, 4,858,425 ఈక్విటీ షేర్లను టాటా క్యాపిటల్ గ్రోత్ ఫండ్ 1 విక్రయించనున్నాయి.

అనాధ బాలలకు తోడుగా విద్యార్థులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : అనాధ బాల బాలికలతో ఓ రోజంతా విద్యార్థినీ విద్యార్థులు మమేకమై అన్న అక్క చెల్లి తమ్ముడు అంటూ వారిని సంతోష సాగరంలో నింపేశారు. అనాధ బాలిక పుట్టినరోజు సైతం అప్పటికప్పుడు కేక్ తెచ్చి వేడుకలు నిర్వహించారు. ప్రపంచాన్ని మర్చిపోయి వారితో గడిపేసారు. రోటొట్రాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్ ట్రాక్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సహకారంతో లీనా చారిటబుల్ ట్రస్ట్‌లో చిన్నారులతో శనివారం వివిధ సహాయ కార్యక్రమాలు చేపట్టారు. న్యూట్రిషన్ ఫుడ్ అనాధ బాల బాలికలకు భోజనం ఏర్పాటు చేశారు. అనాధాశ్రమం లో కావలసిన వసతుల గురించి ఆరా తీసి ఐదు లీటర్ల ప్రెజర్ కుక్కర్ రెండు ఏడు లీటర్ల ప్రెజర్ కుక్కర్ రెండు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటొట్రాక్ చైర్ పర్సన్ ఆర్ టి ఎన్ ఆశాజాస్తి, చైర్ పర్సన్ ఆర్ టి ఎన్ నిత్య జాస్తి, ప్రెసిడెంట్ ఆర్ టి ఎన్ జిబి వివిఎస్ ప్రవీణ్, సెక్రెటరీ ఆర్ టి ఎన్ శంకర్ పవన్, ఎన్‌టిటి వైస్ ప్రెసిడెంట్ తోట శ్రీరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల వరసిద్ది వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రావికమతం : సంకష్టహర చతుర్ధి పర్వదినం సందర్భంగా శనివారం ఆలయంలో విశేషంగా అభిషేకం దూర్వా యుగ్మార్చన, ప్రత్యేక పుష్పార్చన, నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ, వేద ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. ప్రతీ నెలలో వచ్చే సంకష్టహర చతుర్ధి పర్వదినం సందర్భంగా ప్రత్యక్షంగా పాల్గొన్న వారు శీఘ్రంగా ఫలితాన్ని పొందగలరని ఆలయ అర్చకులు గుంటూరు లక్ష్మణరావు తెలిపారు.

ఆశ్రమాలలో ఆగని విద్యార్థి మరణాలు

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలోని కొమ్మిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థిని మాతె సుపర్ణ (11) ఆకస్మాత్తుగా మరణించడం బాధాకరమని సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాల కళాశాలలో జరుగుతున్న విద్యార్థిని విద్యార్థుల మరణాలు వైసిపి ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెల్త్ అసిస్టెంట్ లను అమానుషంగా తీసేయడం వలన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య బాధ్యతలు తీసుకునేవారు లేక పోవటం వల్లే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. విద్యార్థుల మరణాల బాధ్యత పాఠశాలల హెచ్‌ఎం , వార్డెన్లు కళాశాలలో ప్రిన్సిపాల్, వార్డెన్లదే నన్నారు. హెల్త్ అసిస్టెంట్ లను తీసేయడంతో యాజమాన్యం పై భారం పడటంతో యజమాన్యాలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను గాలికొదిలేసాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పలుమార్లు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో లక్ష్మి గణపతి హోమం

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్రం లోని స్వయం భూ గణపతి క్షేత్రాలన్నింటిలో అతి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులచే సామూహికంగా, ఘనంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సనాతన సాంప్రదాయాలను అనుసరించి తెలుగు మాసాలలో చివరి మాస మైన ఫాల్గుణ మాసం, సంకష్ట హర చవితి సందర్భంగా భక్తులుచే లక్ష్మీ గణపతి హెూమం జరిపించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడ మంచిలి చలపతిరావు తెలిపారు. పట్టణ ప్రముఖ స్మార్తాగమ వేద పండితులు శ్రీ ధవళ ప్రసాద్ ప్రసాద్ ఆధ్వర్యంలో గణపతి హెూమం నిర్వహించామన్నారు. ప్రధానంగా భక్తుల మదిలోని కోర్కెలను తీర్చే కొంగు బంగారమైన స్వామి కార్యసిద్ధి గణపతిగా కొలువు తీరి ఉన్నారు. ప్రతీ చవితి రోజున జరిగే కార్యక్రమంలో భాగంగా శనివారం వేకువ జాము నుండి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకములు అనంతరం గణపతి హెూమం నిర్వహించనట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. ఎస్.వి.వి.సత్యనారయణ మూర్తి, ధర్మకర్తల పాలక మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : ఎస్ఐ సతీష్

విశాలాంధ్ర - హుకుంపేట : పట్టభద్రుల ఎన్నికలకు పోలీసుశాఖ నిబంధనలు అధిక్రమించిన వారి పై కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎస్ఐ సతీష్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ ఈనెలా 13 సోమవారం మండల కేంద్రమైన హైస్కూల్ ఇంగ్లీష్ మీడియండి లో జరుగు పోలింగ్ కేంద్రంలోని 140 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని 200 అడుగుల దూరంలో ఇతరులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఉండాలని దీనికు ప్రతి ఒక్కరు కటుబడి ఉండాలని ఈ నిబందనలకు వ్యతిరేఖంగా వ్యవరిస్తే ఎంత వ్యక్తులైన వారిపైన చర్యలు తప్పదని ఆయన హెచ్చారించారు. పోలింగ్ కేంద్రలోని ఓటర్లు మాత్రమే రావలని సూచించారు. మండల కేంద్రంలో మద్యం సేవించి గోడవలు పాలు పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

వాసవిక్లబ్ న్యూ ఆధ్వర్యంలోవాసవి పెన్షన్ స్కీం ఏర్పాటు

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో కొత్తకోట గ్రామంలో వాసవిక్లబ్ న్యూ ఆధ్వర్యంలోవాసవి పెన్షన్ స్కీమ్ ఏర్పాటు చేసారు.అసంఘ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి పుట్టినరోజు సందర్భంగా పెన్షన్ స్కీం ఏర్పాటు చేసి నిరుపేదలు 5గురిని ఎంపిక చేసి వారికీ నెలకు200చెప్పున సంవత్సరం పాటు ఇస్తామని ఆ సంఘ సభ్యులు తెలిపారు. ఈ వాసవి పెన్షన్ స్కీం ను జోన్ చైర్ పర్సన్ కె.సి.జి ఎఫ్ పి. సంతోషికుమార్ ప్రారంభించి అతని చేతులమీదుగా పెన్షన్ పంపిణీచేసారు. ఈక్లబ్ ప్రారంభించిన అనతికాలంలోనే మంచి సేవా కార్యక్రమాలు చేయడంతో అక్లబ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ న్యూ అధ్యక్షులు కె. రమేష్, కార్యదర్శి కె. నరేంద్ర కుమార్,ట్రేజరర్ పి. ఆశోక్, వైస్ ప్రెసిడెంట్ కె. రామారావు, అసంఘ సభ్యులు పాల్గొన్నారు.

లోతుగెడ్డ పీహెచ్సీలో ఎన్‌హెచ్ఆర్సీ బృందం తనిఖీలు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఢిల్లీకి చెందిన జాతీయ నాణ్యత హామీ ప్రామాణిక బృందం (ఎన్ హెచ్ ఆర్ సీ) ప్రతినిధులు డా. రామన్ స్వాతి వమాన్, డా. సుకుమార్ లు పి.హెచ్.సి కి సర్టిఫికేట్ జారీ కొరకు రెండు రోజుల పాటు తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా ఆధ్వర్యంలో లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి గర్భిణులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సుఖప్రసవాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసవాల గదిలో కాన్పులకు సరిపడా పరికరాలు అందుబాటులో లేనట్లు గుర్తించారు. వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి వసతి సదుపాయం లేదని, ఆసుపత్రి పరిసరాల శుభ్రత, ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి కావలసిన వివరాలు గుర్తించామని, త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను జాతీయ నాణ్యత హామీ ప్రామాణిక బృందం వారికి జమాల్ బాషా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ డా.ఎం.ఎస్ లలిత, పి.హెచ్.సి వైద్యాధికారులు డా. లక్ష్మీ కాంత్, డా.జానకి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి, ఆరోగ్య విస్తరణ అధికారి జి.సింహాద్రి మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

సీతంరాజుకు మద్దతుగా ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు శనివారం వేపగుంట రామాలయం వీధి, బిసి కోలనీ, ఎస్.సి కోలనీ, రజక కోలనీ, తదితర ప్రాంతాలలో ప్రచారం చేసారు. పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి అంకె వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవ్వేటి జల్లుబాబు, అంగటి సూరిబాబు, హరి, రామారావు, పువ్వాడ త్రినాధ్, బొద్దు దేముడుబాబు,గంట్ల నర్సింహామూర్తి, భాగ్యలక్ష్మి, రవణమ్మ, స్కేటింగ్ మురళి పాల్గొన్నారు,

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండల కేంద్రంలో ఉన్న బాలికల గురుకుల కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షలలో మంచి ఫలితాలు - మార్గాలు అనే గిరిజన విద్యార్థుల సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వ్యక్తగా భారత మానసిక వైద్య సంఘం జాతీయ అధ్యక్షులు, ప్రభుత్వ మానసిక ఆస్పత్రి పర్యవేక్షకులు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ఒత్తిడి కి గురికాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయాన్నారు. భయం, ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్య కార్యమైన అలవాట్లను అలవాటు చేసుకోవడం ఆటలు, రాయడం, చదవడం వంటి ఒత్తిడిని తగిస్తాయి అన్నారు. సమయని గమనంలో పెట్టుకున్ని చదివితే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి. చిన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడు నుంచే బాగా చదివితే భవిష్యత్తులో మంచి ఫలితలు తీసుకున్ని రావాలన్నారు.అదేవిధంగా ఒత్తిడిని తాగిచ్చు కోవాలని అన్నారు. చదవడం, రాయడం, గ్రూపు చర్చలు చేయడం వలన ఎక్కువ గుర్తు ఉండే అవకాశం ఉంటుందాన్నారు. ఏదైనా ఉద్యోగం సాదించాలన్న ఇప్పుడు నుంచే గట్టిగా సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ రామలక్ష్మి , ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బి.నరేష్,పి. వరహాలు, మండల నాయకులు మాణిక్యం, మత్స్యరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడికి చర్యలు

విశాలాంధ్ర - దేవీపట్నం : డివిజన్ కేంద్రమైన రంపచోడవరం గ్రామ పంచాయితీలో వేసవికాలం లో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య తెలిపారు. అందరికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో గత వారం రోజులుగా రంపచోడవరం పంచాయతీలో ఉన్నటువంటి మరమ్మతులకు గురైన బోర్లు బాగు చేయడం జరుగుతుందని మంచినీటి పైప్లైన్లు కొత్తవి వేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ త్రాగు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మద్యం మత్తులో అత్తను చంపిన అల్లుడు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖలో మరో దారుణం చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో అత్తను చంపిన అల్లుడు సంఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో తీవ్ర అలజడి నెలకొంది. హతురాలు నారాయణమ్మ కు 67 సంవత్సరాలు, మద్యం మత్తులో అల్లుడు బాణాల రాము (47) ఒక్కసారిగా ఉద్దూరాలైన నారాయణమ్మను గోడకేసి కొట్టేయడంతో తీవ్ర రక్తస్రావంతో పడిపోయిన వృద్ధురాలు నారాయణమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని అత్తపై దాడి చేసి గోడకేసి తల కొట్టడం తో వృద్ధురాలైన అత్త మృతి చెందింది. స్థానికల ద్వారా సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు హుట హుటిన సంఘటన స్థలానికి చేరారు. హనుమంతవాక కొండ పై ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితుడును పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని కేజిహెచ్ మాచరికి తరలించి కేసును సిఐ సోమశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.